ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 21 | మే | 2025 | పేజీలు: 4




ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం ప్రారంభించిన ఎంఈఓ

కట్ట ఆంజనేయులు

3

# కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట

ఏం నేరం చేశారని కేసీఆర్‌ను వేధిస్తు న్నారు
ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించినందుకా
తెలంగాణ వరప్రదాయని 'కాళేశ్వరం' కట్టినందుకా
కోటి ఎకరాలకు సాగు నీరిచ్చి తెలంగాణ ను సస్యశ్యామలం చేసినందుకా
రైతుబంధు, బీమా, ఉచిత విద్యుత్ తో రైతును రాజును చేసినందుకా
మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచి నీరిచ్చి నందుకా
కళ్యాణ లక్ష్మి స్కీమ్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్లు చేసినందుకా
రూ.200 ఫించన్ రూ.3 వేలు చేసినందుకా
వెయ్యికి పైగా గురుకుల పాఠశాల లు ఏర్పాటు చేసి నందుకా
సెక్రటేరియట్ అద్భుతంగా కట్టినందుకా
ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందించి ప్రతీ కంట్లో సంతోషం చూసినందుకా
ఏం పాపం చేశారని కేసీఆర్ వెంటబడ్డారో చెప్పాలి
కేసీఆర్ కు నోటీసులు తెలంగాణ ఆత్మ గౌరవానికి గొడ్డలిపెట్టు
విచారణల పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు సహించరు
కాంగ్రెస్ తెలంగాణ కు అరిష్టం
ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన సర్కార్
ప్రజల దృష్టి మళ్లించేందుకే నోటీసుల పేరుతో డైవర్షన్ పోలిటిక్స్
రేవంత్ రెడ్డి సర్కార్ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
కేసీఆర్ తో గోక్కున్నోళ్లెవరు బాగుపడలే
కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించక తప్పదు
బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**హైదరాబాద్,మే20** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. విశ్వఖ్యాతి గాంచిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కేసీఆర్ కు వచ్చిన పేరుప్రతిష్టలు చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం విషం కక్కుతోందని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. నయాపైసా దుర్వినియోగం జరగకపోయినా ఏదో అవినీతి జరిగినట్లు అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను పక్కదారి పట్టించిన కాంగ్రెస్ జిత్తులమారి రాజకీయం చూసి గోబెల్స్ కూడా సిగ్గు పడతాడని ఆయన ఎద్దేవా చేశారు. అసలు ఏం నేరం చేశారని కేసీఆర్ ను వేధిస్తున్నారు ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించినందుకా 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో కాంగ్రెస్, బీజేపీ లను గడగడలాడించి మెడలు వంచినందుకాతెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను సాకారం చేసేందుకు ఆమరణ దీక్ష చేపట్టి చావు నోట్లో తలపెట్టి పోరాడినందుకా పదేళ్ల ముందు చూపు పాలనతో తెలంగాణ వరప్రదాయని 'కాళేశ్వరం' కట్టి కోటి ఎకరాలకు ..మిగతా 2లో

జిల్లాలో రాజీవ్ యువవికాసం పథకం ద్వారా

# 41,547 దరఖాస్తులు

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్



**నాగిరెడ్డిపేట్,మే20(ప్రజాజ్యోతి):** రాజీవ్ యువవికాసం పథకం ద్వారా జిల్లాలో మొత్తం 41,547 దరఖాస్తులు వచ్చాయాని జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి సురేందర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించడంలో జాప్యం జరుగుతుండడంతో నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్డివో మాట్లాడుతూ నాగిరెడ్డిపేట మండలంలో 12,624 రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు రాగా మండల పరిషత్ సిబ్బంది మంగళవారం వరకు 131 దరఖాస్తులను పరిశీలించడం సిబ్బందిపై ..మిగతా 2లో

# నేరం చేసినవారికి శిక్ష తప్పదు

## కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర

## వాసీమా బేగం హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.2000 జరిమానా

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 20.** నేరానికి పాల్పడిన ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఎల్లారెడ్డి మండలానికి చెందిన వాసీమా బేగం హత్య కేసులో నిందితుడైన పసిముద్దీన్ అలియాస్ టిల్లు అనే వ్యక్తికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.2000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి సి.హెచ్. వి. ఆర్. ఆర్. వర ప్రసాద్ తీర్పు వెలువరించారు. ఈ ఘటన 10.05.2022న ఎల్లారెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. వాసీమా బేగం తన ఇంటి ముందు అరుగుపై కూర్చుని ఉండగా, నిందితుడు టిల్లు ఇనుపరాడ్‌తో ఆమె తలపై పలు మార్లు బలంగా కొట్టి హత్య చేశాడు. ఈ ..మిగతా 2లో



# ఘనంగా గ్రామదేవతలకు బోనాలు

**నాగిరెడ్డిపేట్,మే20(ప్రజాజ్యోతి):** మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామదేవతలకు ఘనంగా బోనాల సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామములోని ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆలయం నూతనంగా నిర్మించిన సందర్భంగా గ్రామదేవతలకు పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు తీశారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనం తీసి సుమారు 200 బోనాలు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పుళ్ళు పోతరాజులు శివసత్తుల విన్యాసాలతో గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. అనంతరం మహిళలు గ్రామదేవతలకు ఒడిబియ్యం పోసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 20.** వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాల వలన వరదలు సంభవించినపుడు వెంటనే సహాయ పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని రాజస్వ మండలాధికారిని వీణ అన్నారు. మంగళవారం పట్టణంలోని గురు రాఘవేంద్ర కాలనీలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గత సంవత్సరం అధిక వర్షాల వలన గురు రాఘవేంద్ర కాలనీ వాసులు ఇబ్బందులకు గురైన కారణంగా ఈ సంవత్సరం కాలనీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అవగాహన కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరించారని తెలిపారు. వరదలు సంభవించినపుడు ఆయా ప్రజలను ముందస్తు చర్యలతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి సుధాకర్, తహసీల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్, ఫైర్, ఇరిగేషన్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన గ్రామ దేవతలకు బోనాలు

**రామారెడ్డి మే 20 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో నూతన గా నిర్మించిన గ్రామ దేవతల నూతన దేవాలయలు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి బోనంలు తీయడం జరిగింది. అన్ని సంఘాలు కుల సంఘాలు పెద్దమనుషులు వివిధ పార్టీ రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను అమ్మవార్లకు సంబంధించి సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమలో విడిసి అధ్యక్షులు సాయిలు, వీడిసి కార్యవర్గ సభ్యులు బండి నరసింహులు, కుర్మా రాజు, వడ్డే తిమ్మయ్య, పోచంపేట్ గ్రామం మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి, గీ రెడ్డి శివారెడ్డి, తంకర్ రవి,పల్లె నిశాంత్, పోతుల చిన్న భాస్కర్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### జిల్లా గ్రామీణభివృద్ది అధికారి సురేందర్



**నాగిరెడ్డిపేట్,మే 20( ప్రజాజ్యోతి):** మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి సురేందర్ మాట్లాడుతూ... మహిళా సంఘాల సభ్యులు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మహిళలను కోరారు.ఉపాధి హామీ పథకంలోని హార్టి కల్చర్ ద్వారా మునగ పంట సాగు చేపట్టడం ద్వారా రైతులకు గుంతలు తీయడానికి,నీళ్లు పోయడానికి కూడా ఉపాధి హామీ డబ్బులు జమ అవుతాయని తెలిపారు. దీని వలన అధిక లాభాలు పొందవచ్చు అని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజ్ ద్వారా 683 సంఘాలకు 36 కోట్ల 80 లక్షలు లక్ష్యం ఉందని తద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి పాల్పడాలని సిబ్బందికి సూచించారు.ఇట్టి రుణాల వినియోగం పైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని. స్త్రీ నిధి రికవరీ చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరంలో 4 కోట్ల రూపాయల లక్ష్యం వచ్చిందని స్త్రీ నిది రీజినల్ మేనేజర్ కిరణ్ తెలిపారు. అట్టి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, ఏపిఎం జగదీష్,వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాలు సిబ్బంది పాల్గొన్నారు.



ఈరోజు వన్నెల్ (బి) గ్రామపంచాయతీ,బాల్కొండ మండలం యందు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మార్కౌట్ ఇవ్వడం జరిగింది. గౌరవనీయులైన ఎంపీడీవో గారు, ఎంపీఓ గారు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ఉచిత కంటి వైద్య శిబిరం

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ లైన్స్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రవళిక కంటి పరీక్షలు నిర్వహించి మోతి బిందువు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లైన్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రతి మంగళవారం కంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు ఈ ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం కోరారు.

## ప్రభుత్వ పార్య పుస్తకాలను అమ్ముటకు అనుమతి పొందలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రాజు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 20. జిల్లాలో ప్రైవేటు పారశాలల విద్యార్థులకు ప్రభుత్వ పార్య పుస్తకాలను అమ్మే బుక్ స్టాల్ యజమానులు 2,000 వేల రూపాయల టీడీని జిల్లా విద్యాశాఖ కార్యాలయం పేరున డీడీలు తీసి జిల్లా ఉప విద్యాశాఖ కార్యాలయం, కామారెడ్డి లో తేది:01.06.2025 లోపు సమర్పించి ప్రభుత్వ పార్య పుస్తకాలను అమ్ముటకు అనుమతి పొందగలరని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.




# సిందూర్ వీధిగా నామకరణం

**కామారెడ్డి టౌన్ ప్రజాజ్యోతి మే 20** కామారెడ్డిలోని అశోక్ నగర్ లో ఓ వీధికి సిందూర్ కాలనీగా మంగళవారం కాలనీవాసులు నామకరణం చేశారు. ఇటీవల పాకిస్థాన్ పై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో యుద్ధం చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. దాన్ని ఆదర్శంగా తీసుకొని ఆ కాలనీకి సింధూర్ వీధిగా నామకరణం చేసినట్లు కాలనీవాసులు తెలిపారు.



# ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం ప్రారంభించిన ఎంఈఓ

కట్ట ఆంజనేయులు.

**రెంజల్, మే 20(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ప్రారంభించారు. రెంజల్ మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠాశాల ఆవరణలో మంగళవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ఎంఈఓ కట్ట ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్య శిబిరంలో డిఆర్పి లు తెలియజేస్తున్న విషయాలు అవగాహనతో అవలంబించుకొని విద్యార్థిని, విద్యార్థులు తరగతి గదులలో బోధించే బోధన అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దాలని కొనియాడారు. ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుండి 24 తేదీ వరకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణ శిబిరంలో చురుకుగా పాల్గొని నూతన విషయాలను చేర్చుకొని విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరి విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల పీఆర్టీయూ అధ్యక్షులు టి సోమలింగం గౌడ్, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, డిఆర్పి శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, నరేంద్ర, శేఖర్ మయూరి, తదితరులు పాల్గొన్నారు.

# 'సైద్ధాంతిక స్పష్టత' వామపక్షాలకు గీటురాయి

## జె.జె.సి.పి. బాబూరావు, రీసెర్చ్ స్కాలర్





**రామారెడ్డి మే 20 (ప్రజా జ్యోతి)** వర్గ పోరాట సంఘర్షణ నేపథ్యంగా కొనసాగుతున్న ఆయా కమ్యూనిస్ట్ పార్టీలలో నేడు సైద్ధాంతిక స్పష్టతలు లోపిస్తూనే ఉన్నాయి. తత్ఫలితంగా ఆయా కమ్యూనిస్ట్ పార్టీలలో అనేక దుందుకుడు ధోరణులు చాలా ప్రస్ఫుటంగా పొడచూపుతూన్నే ఉన్నాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. కమ్యూనిస్ట్ పార్టీలలో అనేక చీలికలు - పేలికలే వాటికి నిదర్శనంగా నిలుస్తున్నాయి అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. అందువలన ఆయా కమ్యూనిస్ట్ పార్టీలు సైద్ధాంతిక స్పష్టతాలకు తప్పనిసరిగా పెద్దపీట వేసి తమ లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

### సోవియట్ యూనియన్ లోనూ...!

మరియు తూర్పు యూరప్ లోనూ సోషలిజం పతనం చెందిననూ నేటికిని అనేక దేశాలలో సోషలిజం స్ఫూర్తి సజీవంగా కొనసాగుతూనే ఉంది. లాటిన్ అమెరికా దేశాలలో ఆయా కమ్యూనిస్ట్ పార్టీలు సైద్ధాంతిక స్పష్టత విషయంలో పూర్తి స్పష్టతను కలిగి ఆ దిశగా గమనం సాగిస్తూ ఉండడమే కాకుండా విజయపథంలో అప్రతిహతంగా దూసుకుపోతూనే ఉండడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కాని కొన్ని దేశాలలోని ఆయా కమ్యూనిస్ట్ పార్టీలలో సైద్ధాంతిక స్పష్టతలు కొరవడినట్లుగా స్పష్టంగా వెల్లడవుతూనే ఉంది.

### భారతదేశం లోని అనేక కమ్యూనిస్ట్ పార్టీలు..!

సైద్ధాంతిక స్పష్టత విషయంలో వెనకడుగు వేస్తున్నట్లుగానే కనిపిస్తుంది అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. కమ్యూనిస్ట్ పార్టీలు అనేక చీలికలకు గురికావడం సమ-సమాజ స్థాపనకు గుదిబండగా మారాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. 'ప్రపంచ కార్మికుల్లారా ఏకం కండి. పోరాడితే పోయేదేమీ లేదు' అని గొంతు చించుకునే కమ్యూనిస్టులు తాము మాత్రం చీలికలు - పేలికలుగా విడిపోవడం భారత కమ్యూనిస్ట్ ఉద్యమంలో అత్యంత విషాదకరంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. అదే కమ్యూనిస్టులు మళ్ళీ 'వామపక్షాల ఐక్యత వర్ధిల్లాలి' అనే గొంతు చించుకుంటూ ఆ దిశగా కనీసం అడుగులు కూడా వేయకుండా కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితం కావడం కమ్యూనిస్టుల తిరోగమనాన్ని వెల్లడిస్తుంది అని చాలా స్పష్టంగా చెప్పకనే చెప్పవచ్చు. ఈ మధ్య కాలంలో కొన్ని కమ్యూనిస్ట్ పార్టీలు చీలిపోవడం, అదే విధంగా మళ్ళీ ఐక్యం కావడం అనే అపసవ్య ధోరణులు పరిపాటిగా మారుతుండటం విచారకరం. అందువలన ఆయా కమ్యూనిస్ట్ పార్టీలలో స్పష్టమైన సైద్ధాంతిక స్పష్టతలు కొరవడటం మూలంగానే ఇలాంటి విపత్కర ధోరణులు సంభవిస్తున్నాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

### కమ్యూనిస్ట్ పార్టీలు సైద్ధాంతిక స్పష్టతని విస్మరించి..!

ఎన్నికలలో బూర్జువా పార్టీలతో అవకాశవాద ఎత్తులు - పొత్తులు కొనసాగించడం మూలంగా సొంత క్యాడర్ సైతం వ్యతిరేకతని ప్రదర్శిస్తుండడాన్ని అనేక సందర్భాలలో చాలా స్పష్టంగా గమనించవచ్చు. భారతదేశంలో కమ్యూనిస్ట్ ఏర్పడి వంద వసంతాలు కావస్తున్ననూ క్రమంగా శ్రామిక వర్గానికి దూరమవుతూనే ఉంది. అంతిమంగా జాతీయ హోదాని సైతం కోల్పోయి ప్రజా విశ్వాసానికి దూరం కావడం దరిమిలా నేటికిని అధికారానికి చేరుకోలేకపోవడం పెను విషాదకరం. కమ్యూనిస్ట్ పార్టీలో అసంఖ్యాక చీలికలు కూడా అధికారానికి ఆమడ దూరాన ఉంచుతున్నాయి అని అర్థం చేసుకోవచ్చు. కమ్యూనిస్ట్ పార్టీలలో చీలికల మూలంగా కమ్యూనిస్ట్ వ్యతిరేక పార్టీలు సులువుగా అధికారంలోకి రావడానికి పరోక్షంగా దోహదపడుతున్నాయి అని నిర్దిష్టంగా చెప్పవచ్చు.

### నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీలలో కూడా...!

సైద్ధాంతిక స్పష్టత కొట్టొచ్చినట్లుగానే కనిపిస్తుంది అని భావించవచ్చు. ఈ తరుణంలోనే వామపక్షాలు సైద్ధాంతిక స్పష్టతతో కొనసాగలేకపోతే తత్ఫలితంగా ప్రతికూలమైన ఫలితాలు సంభవిస్తాయి' అని నేపాల్ ప్రధానమంత్రి కె.పి.శర్మ ఓలి ఇటీవల ప్రస్తావించడం విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. 'వాస్తవికమైన సైద్ధాంతిక వైరుధ్యాలకు బదులుగా వ్యక్తిగతమైన పట్టుదలల వలన కమ్యూనిస్ట్ పార్టీలకు తీవ్ర నష్టం జరుగుతూనే ఉంది. ఖచ్చితమైన సరైన విషయాలను వ్యతిరేకించే పెడధోరణి నేపాల్ కమ్యూనిస్ట్ ఉద్యమంలోనూ ఉంది. వ్యక్తిగతమైన ప్రయోజనాల నిమిత్తం కొందరు కావాలని విభజన రేఖలను సృష్టించారు' అని ఆయన ఆవేదనని వ్యక్తం చేయడాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా గమనించవచ్చు.

### ఈ పరంపరలోనే ముఖ్యంగా..!

'సైద్ధాంతిక స్పష్టత లేకపోతే కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీవ్ర హాని జరుగుతుంది అనేది వాస్తవం. అందువలన సైద్ధాంతిక పునాదులు చాలా గట్టిగా ఉండాలి. అంత బలమైన పునాదులు ఉన్న సైద్ధాంతిక ఆలోచనలనే ఇచ్చి పుచ్చుకోవాలి. లేకపోతే కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీవ్రమైన హాని మాత్రమే కాకుండా ప్రతికూలమైన ఫలితాలు సైతం సంభవిస్తాయి. సరైన సైద్ధాంతిక అవగాహన లేకుండా మరియు దిశా నిర్దేశం లేకుండా అనేక అపసవ్య దిశలలో పయనిస్తూ ఆలోచనలను విస్తరించుకోవడం అనేది ఏమాత్రం సహేతుకం కాదు. ఈ విధంగా దిశారహిత గమనంగా ముందుకు సాగడం పూర్తిగా అర్థరహితం. అలాగే కమ్యూనిస్ట్ ఉద్యమంలో ఒనగూడుతున్న మొండి పట్టుదల ధోరణులను విడనాడాల్సిన అవసరం తప్పకుండా ఉంది' అని నేపాల్ ప్రధానమంత్రి కె.పి.శర్మ ఓలి ప్రముఖంగా ప్రస్తావించడాన్ని బట్టి కమ్యూనిస్ట్ పార్టీలు సైద్ధాంతిక స్పష్టతకి పెద్దపీట వేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తుంది అని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఆయన వ్యాఖ్యలు కమ్యూనిస్ట్ పార్టీల పురోగమనానికి ఎంతగానో దోహదపడతాయి అని విస్పష్టంగా చెప్పవచ్చు. ఆ క్రమంలోనే 'బహుళ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థ' అనే భావనని ఆయన చాలా బలంగా సమర్థించడాన్ని సైతం చాలా స్పష్టంగా గమనించవచ్చు. అంతిమంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆయా కమ్యూనిస్ట్ పార్టీలు తమ వర్గ విభేదాలకు అతీతంగా 'సైద్ధాంతిక స్పష్టత' గీటురాయిగా ప్రాధాన్యం ఇస్తూ సమసమాజ స్థాపన లక్ష్యంగా పురోగమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

# కాలభైరవ స్వామికి లక్ష పుష్పార్చన



## వైశాఖ చివరి మంగళవారం ప్రత్యేక పూజలు

**రామారెడ్డి మే 20 (ప్రజా జ్యోతి)** శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఇస్సన్నపల్లి, రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవునికి మంగళవారం వైశాఖమాసం నాలుగో వారం స్వామివారికి లక్ష పుష్పార్చన స్వామివారికి పూలదండలతో అలంకరించడం జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడమైంది. బహులాష్టమి సందర్భంగా భక్తుల తో హెూమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో బుర్ల ప్రభు గుప్తా, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, భరత్, ఆయా గ్రామాల భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

